క్లుప్తంగా

రేపు ఫుట్‌బాల్ టోర్నీ

గద్వాల: సీనియర్ ఫుట్‌బాల్ క్రీడాకారుడు సంజీవయ్య జ్ఞాపకార్థం 16న పాఠశాల విద్యార్థులకు ఫుట్‌బాల్ టోర్నీ నిర్వహిస్తు న్నామని ఫుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు బండల వెంకట్రాములు తెలిపారు. స్థానిక తేరుమైదానంలో జరిగే ఫుట్‌బాల్ టోర్నీ క్రీడా కారులు, విద్యార్థులు హాజరు కావాలని ఆయన కోరారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

మానవపాడు: మండలంలోని ఆయా గ్రా మాల్లో వర్షకాలన్ని దృష్టిలో పెట్టుకుని సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్ రిజ్వాన తాన్వీర్ తెలి పారు. శుక్రవారం తప్పకుండా డ్రై డే నిర్వహిం చాలన్నారు. ఆమె మాట్లాడారు. మురుగు కాల్వలు, మనచుట్టు ఉన్న పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని సూ చించారు. ఎక్కు వ రోజులు నిల్వ ఉన్న పదార్థాల వస్తువులను ఉంచరాదని పిలుపునిచ్చారు.

2736మంది యువత గుర్తింపు

అలంపూర్ రూరల్: మండల పరిధిలోని గ్రామాలకు సంబంధించి 2736మంది 18 నుంచి 21 ఏళ్ల మధ్యలో గల యువతను ఎస్‌కెఐఎస్ డాటా ద్వారా గుర్తించినట్లు తహ సీల్దార్ సుభాష్‌నాయుడు శుక్రవారం తెలి పారు. 758మంది ఎన్రోల్ అయ్యారని తెలి పారు. ఫామ్ 6 ద్వారా నూతనంగా 632మం ది కలెక్ట్ చేసినట్లు తెలియజేశారు. 630మంది యువత ఉర్లో లేరని, 157మంది వయస్సు తక్కువగా ఉన్నారని, వివరాలు తెలియని వారు 106మంది కలరని, ఇంకా మిగిలినవి 653మంది ఉన్నారని తహసీల్దార్ తెలిపారు.

సమస్యలు పరిష్కరించాలి

మల్దకల్ : విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాని ఏబీవీపీ నాయకుడు సతీష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవా రం స్థానిక జూనియర్ కళాశాల విద్యార్థు లుతో ర్యాలీగా తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ.. ఎంతో కాలంగా పెండింగ్‌లో సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. అనంతరం తహసీల్దార్ హరికృష్ణకు వినతి అందజేశారు. విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐగా కృష్ణదేవ

ఎర్రవల్లిచౌరస్తా: కోదండాపురం నూతన ఎస్సైగా శుక్రవారం కృష్ణదేవ పీఎస్‌లో బాధ్య తలు చేపట్టారు. గతంలో ఇక్కడ విధులు నిర్వహిస్తున్న వెంకటస్వామి ఎన్నికల నేప థ్యంలో బదిలీపై వనపర్తి వీఆర్‌కి వెళ్లడంతో.. నాగర్‌కర్నూల్ డీసీఆర్‌బీ నుంచి బదిలీపై వచ్చినట్లు ఆయన తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం తనవంతు కృషిచేస్తానని పేర్కొన్నారు.

పాముకాటుతో ఎద్దు మృతి

అయిజ: పాము కాటుకు ఎద్దు మృతిచెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని భూంపురంకు చెం దిన ఆంజనేయులు ఎప్పటిలాగే కళ్లం దొడ్డిలో రెండు ఎద్దులను తాళ్లతో కట్టివేశాడు. అయితే శుక్రవారం ఒక ఎద్దును పాము కాటువేసింది. రూ. 60 వేలు విలువచేసే ఒక ఎద్దు చనిపోయింది.

ఐదు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

కేటీదొడ్డి: అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లతోపాటు ఇసుకలోడు ఉన్న మూడు ట్రాక్టర్ ట్రాలీలను పట్టుకున్న సం ఘటన కేటీదొడ్డి పోలీస్ స్టేషన్‌లో చోటుచేసు కుంది. మండల పరిధిలోని ఈర్లబండ సమీ పంలో పోలీసులు శుక్రవారం పెట్రోలింగ్ చేస్తుండగా విశ్వసనీయ సమాచారం మేరకు.. ఈర్లబండ శివారులో బూడిదపాడుకు వెళ్లె సమీపంలో ఇసుకలోడుతో ఉన్న రెండు ట్రాక్టర్లు, ఇసుకతో నింపిన మూడు ట్రాక్టర్లను పట్టుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించి యాజ మానులపై కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తు న్నట్లు ఎస్ఐ వెంకటేష్ తెలిపారు.

వర్షం కోసం పూజలు

కేటీదొడ్డి: వర్షాలు సమృద్ధిగా కురవాలని మం డలంలోని పాగుంటకు చెందిన రైతులు, గ్రామస్తులు శుక్రవారం పాగుంట లక్ష్మీవేంకటే శ్వరస్వామి ఆలయంలోని ప్రత్యేక పూజలు చేశారు. కాడెద్దులు, ఎడ్లబండ్లతో కృష్ణనది పుణ్యక్షేత్రానికి బయలుదేరి అక్కడే రాత్రి నిద్రించి కృష్ణానది నీరు పవిత్ర జలాలను గ్రామానికి తీసుకొచ్చి బాజాభజంత్రీలు, డప్పులు శబ్దాలు, భజన మధ్య పవిత్ర జలా లను ఊరేగించారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి

అలంపూర్ రూరల్ : శ్రీశైలం బ్యాక్ వాటర్ కిం ద భూములను కొంతమంది వ్యక్తులు రైతు లను రానివ్వకుండా దౌర్జన్యంతో సాగుచేసు కుంటున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని శుక్రవారం సీపీఐ నియోజకవర్గ ప్రధాన కార్య దర్శి పెదబాబు ఆ పార్టీ నాయకులతో కలిసి తహసీల్దార్ సుభాష్‌నాయుడుకు వినతి పత్రం అందజేశారు. కూడవెల్లి శ్రీశైలం బ్యాక్ వాటర్ కింద ప్రతి ఏటా డిసెంబర్ మాసంలో పొలాలు అందుబాటులోకి వస్తాయని అట్టి ప్రభుత్వ భూములను రైతులు సాగు చేసు కుంటున్నారని తెలిపారు.

యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడి

ఏడీఏ సక్రియ నాయక్



బుద్దారెడ్డిపల్లిలో పత్తి పంటను పరిశీలిస్తున్న ఏడీఏ

ఎర్రవల్లిచౌరస్తా: రైతులు సరైన యాజమాన్య పద్ధతులు పాటిస్తేనే అధిక దిగుబడులు సాధిం చొచ్చునని ఏడీఏ సక్రియ నాయక్ అన్నారు. శుక్ర వారం ఇటిక్యాల మండల పరిధిలోని చాగాపురం వ్యవసాయ క్లస్టర్‌ను ఆయన సందర్శించి పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం బుద్దారెడ్డిప ల్లి గ్రామంలో రైతులు సాగుచేసిన పత్తిపంటను స్థానిక ఏఈఓతో కలిసి క్షేత్రస్థాయిలో ఆయన పరిశీ లించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం పత్తి పంటలో ఎర్రతెగులు లోపం అధికం గా ఉందని, దీంతో పత్తిమొక్క కాండం, ఆకులు అధిక మొత్తంలో ఎరుపురంగులోకి మారుతు న్నాయన్నారు. వాతావరణంలో వేడి అధికంగా ఉం డటంతో రసం పీల్చే పురుగుల ఉధృతి పెరగడంతో ఎర్రతెగులు అధికంగా ఆశించిందన్నారు. దీని నివారణకు మెగ్నీషియం సల్ఫేట్ 5గ్రా చొప్పున లీటర్ నీటికి అదేవిధంగా 19.19.19 (ఎన్‌పీకె)5గ్రా చొప్పున లీటర్ నీటికి కలిపి మొక్కలు తడిచేలా పిచికారి చేయాలన్నారు. రైతులు ఎవరూ కూడా ప్రస్తుతం ఉన్న పత్తి పంటలను తొలగించకుండా.. వర్షాలు పడిన వెంటనే తగిన సస్యరక్షణ చర్యలు చేపడితే పంటను కాపాడుకోవచ్చునని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ భరత్, రైతులు, తదితరులు ఉన్నారు.

పత్తిపంట పరిశీలన

అలంపూర్ రూరల్ : మండల పరిధిలోని అలంపూర్, కాశీపూర్ శివారులోని పత్తి పంటలను శుక్రవారం ఏఓ అనిత పరిశీలించారు. వర్షాధార ఆధారిత పొలాలలో ఇంకా వేయలేదన్నారు. బోరుబావుల కిం ద నీటివసతి ఉన్న ప్రాంతాలలో కొద్దిగా పత్తి, మొక్క జొన్న పంటలు ఉన్నట్లు ఆమె తెలియజేశారు.

రూ. 10 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు



సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే అబ్రహం

అయిజ: మున్సిపాలిటీలోని 12వ వార్డులో రూ. 10 లక్షలతో చేపట్టిన సీసీరోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే అబ్రహం శుక్రవారం భూమిపూజ చేశారు. అనం తరం భీమరాయుడి గుడిలో స్వామివారిని దర్శిం చుకున్నారు. ఈ సందర్భంగా ఆలయం షెడ్‌నిర్మా ణానకి నిధులు మంజూరు చేయాలని ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను కోరారు. అదేవిధంగా సుంకులమ్మ, లింగమయ్య ఆలయాలకు వెళ్లేదా రిలో హైలెవల్ కల్వర్టు నిర్మించాలని కోరారు. దాని కోసం నిధులు మంజూరు చేయిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అదేవిధంగా 3వ వార్డులోని ఎస్సీ కాలనీకి చెందిన రాజుకు ఆయన నివాసంలో సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన రూ. 1.50 లక్షల చెక్కును అందజేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బస్సుకోసం రోడ్డెక్కిన విద్యార్థులు



రోడ్డుపైబైఠాయించిన విద్యార్థులు

కేటీదొడ్డి: మండల పరిధిలోని కొండాపురం స్టేజీ మీదుగా గద్వాలకు వెళ్లే ఆర్టీసీ బస్సు సమయానికి రావడం లేదని శుక్రవారం విద్యార్థులు రోడ్డెక్కారు. సుమారు గంటపాటు గద్వాల, రాయిచూర్ రోడ్డుపై బైఠాయించారు. దీంతో వాహనాలు రెండు వైపులా నిలిచిపోయాయి. రాయిచూర్ గద్వాలకు మధ్యన డిచే ఆర్టీసీ బస్సులు పాఠశాలకు వెళ్లే సమయాల్లో లేక ఇబ్బందులు పడుతున్నామని కేటీదొడ్డి, కొండా పురం, మైలగడ్డ, పాతపాలెం విద్యార్థుల సంఖ్య అధికంగా ఉంటుందని బస్సు సర్వీసులు పెం చాలని అధికారులకు విన్నవించిన పట్టించుకొవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు.

స్పందించిన ప్రజా ప్రతినిధులు...

గద్వాల రాయిచూర్ రహదారిపై ఆర్టీసీ బస్సులు లేక కొండాపురం స్టేజీ విద్యార్థులు, ప్రయాణికులు రోడ్డుపై బైఠాయించారు. ఎమ్మెల్యే తనయుడు సాయిసాకేతన్, జెడ్పీటీసీ రాజశేఖర్ విషయం తెలు సుకున్న విద్యార్థుల వద్దకు వెళ్లి సమస్యను అడిగి తెలుసుకున్నారు. బస్సులు సమయానికి వచ్చేలా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని విద్యార్థులకు నచ్చజెప్పడంతో నిరసన విరమించారు. వారితో పాటు మండల అధ్యక్షుడు ఉరుకుందు, నాయకులు తదితరులు ఉన్నారు.

రోడ్డువేయాలని గ్రామస్తుల నిరసన



అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలపుతున్న గ్రామస్తులు

రాజోళి: మండలంలో మేజర్ గ్రామ పంచా యతీగా ఉన్న మాన్‌దొడ్డికి బీటీరోడ్డు లేక అవస్థలు పడుతున్నామని గ్రామస్తులు శుక్ర వారం నిరసన చేశారు. వెంకటాపురం స్టేజీ నుంచి తనగల, పచ్చర్ల, మాన్‌దొడ్డి వరకు బీటీ రోడ్డు పరిస్థితి అధ్వాన్నంగా తయారైంద ని, రోడ్డు పనులు వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు గ్రామంలోని పురవీధుల గుండా ప్లకార్డులు పట్టుకుని ర్యాలీ చేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీగా వెళ్లి విగ్రాహానికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమం లో గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యపనులు చేపట్టాలి

అయిజ: మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో ప్రతిరోజూ పారిశుద్ధ్య పనులు చేపట్టాలని మున్సి పల్ చైర్మన్ చిన్న దేవన్న అన్నారు. శుక్రవారం ఐదోవార్డు కౌన్సిలర్ శ్రీరాములుతో కలిసి పర్దిపురం లో పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. కొన్ని ప్రదే శాల్లో డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని, విద్యుత్ స్తంభా లకు బల్బులు వెలగడంలేదని గ్రామస్తులు తెలిపారు.

ఓటుహక్కు నమోదు చేసుకోవాలి

మానవపాడు: 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒ క్కరూ తప్పకుండా ఓటుహక్కు నమోదు చేసుకో వాలని ఎంపీడీఓ రమణరావు సూచించారు. శుక్ర వారం మండలంలోని అమరవాయి, మానవపాడు తదితర గ్రామాల్లో ఓటునమోదు ప్రక్రియను పరిశీ లించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో ప్రజలకు అవ గాహన కల్పించాలని సూచించారు. కార్యదర్శి మహేష్, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.



ఓటు నమోదును పరిశీలిస్తున్న ఎంపీడీఓ

ఎఫ్ఎస్‌టీపీ నిర్వహణపై అవగాహన



ఎఫ్ఎస్‌టీపీని పరిశీలిస్తున్న విద్యార్థులు

అయిజ: పట్టణంలోని అక్షర హైస్కూల్ విద్యార్థు లకు శుక్రవారం మున్సిపల్ ఇన్విరాన్మెంటల్ ఇంజ నీర్ సురేష్, వార్డ్ ఆఫీసర్ భరత్ ఎఫ్ఎస్‌టీపీ నిర్వ హణపై అవగాహన కల్పించారు. శుక్రవారం మున్సి పాలిటీ పరిధిలోని పర్దిపురం శివారులోని డంపింగ్ యార్డ్ చేరుకొని తడి,పొడి చెత్తను వేరుచేసే వధానం గురించి అధికారులను అడిగి తెలుసుకు న్నారు. అదేవిధంగా అధికారులు విద్యార్థులకు ఎఫ్ఎస్‌టీపీ (మానవ వ్యర్థాలతో ఎరువు తయారి) విధానానికి సంబంధించిన పరికరాలను చూపించి, అవి పనిచేసే విధానం గురించి అవగాహన కల్పిం చారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది శివశం కర్‌రెడ్డి, ప్రకాష్, రాకేష్, అక్షర పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములపై సోషల్ మీడియాలో హల్‌చల్

రాజోళి: మండలంలోని ముండ్లదిన్నెలో వివాదాస్ప దంగా ఉన్న ప్రభుత్వ స్థలం మరోసారి తెరపైకి వచ్చింది. ఇప్పటికే ఆ స్థలంపై కబ్జాకారుల కన్ను ఉందని కొందరు గ్రామస్తులు అధికారులకు విన్న వించగా.. జిల్లా అధికారులు పరిశీలించారు. అయితే శుక్రవారం ఆ భూమిలో ఒక వర్గానికి చెం దిన వారు తమ అనుచరులతో హద్దులు ఏర్పాటు చేసుకున్నారు. దీనికి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో హల్‌చల్ చేశాయి., గతంలో ఇక్కడ ప్రభుత్వం తరపున ప్లాట్లు ఇవ్వగా.. మిగిలిన స్థలాన్ని కొందరు అమ్ముకున్నారని, దీన్ని కూడా కాజేసేందుకు చూస్తున్నారని ఆరోపణలున్నాయి.



‘ఫ్రైడే.. డ్రై డే’ నిర్వహించాలి

ధరూరు : సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండా లని, అందుకు ఆరోగ్య కార్యకర్తలు, ఏఎన్‌ఎంలు ప్రతి శుక్రవారం ‘ఫ్రైడే..డ్రై డే’ నిర్వహించాలని ఆరోగ్య పర్యవేక్షకుడు హీర్యానాయక్ అన్నారు. ప్రోగ్రాం ఆఫీసర్ మదర్ అండ్ చైల్డ్ హెల్త్ డాక్టర్ స్రవంతి ఆదేశాలమేరకు శుక్రవారం మండల కేం ద్రంలోని వైద్య సిబ్బందితో కలిసి ఇంటింటికీ తిరిగి పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సీజనల్‌గా వచ్చే డెంగ్యూ, చికున్ గున్యా, మలే రియా, డయేరియా వంటివ్యాధులపై అప్రమత్తంగా ఉండి తగు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమం లో డాక్టర్ శరణ్య, సీహెచ్‌ఓ ఆనందయ్య, ఏఎస్‌ఎం లు పాల్గొన్నారు.

అలంపూర్‌రూరల్: మండల పరిధిలోని క్యాతూర్ పీహెచ్‌సీ పరిధిలోని గ్రామాల్లో శుక్రవారం డ్రైడే సం దర్భంగా లార్వ సర్వే చేపట్టారు. లార్వలు ఉన్న అబైట్ వేశారు. చిన్న చిన్న గుంతలను పూడ్చి వేశారు. టైర్లు, వాటర్ ట్యాంక్‌లు, బిందేలు, పరిశీలించి లార్వలు ఉన్న చోట నిర్మూలించారు. ఈ కార్యక్రమం లో వైద్యా సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

సంకల్పయాత్ర పోస్టర్ల విడుదల

ఎర్రవల్లిచౌరస్తా: ఇటిక్యాల మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నతపాఠశాలలో శుక్రవారం జీవశాస్త్ర ఉపా ధ్యాయుల కాంప్లెక్స్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎస్ సాధనకోసం చేపట్టిన సం కల్పయాత్ర పోస్టర్లను విడుదల చేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారంకోసం 16న జిల్లా కేంద్రంలోని వైఎస్సా ర్‌లో చేపట్టే సంకల్ప యాత్రకు ఉద్యోగులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలలకు చెందిన జీవశాస్త్ర ఉపాధ్యా యులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ధరూరు : ఈ నెల 16న ఆలంపూర్ నుంచి ప్రారం భమయ్యే సంకల్ప యాత్రకు సంబంధించిన వాల్‌పోస్టర్, కరపత్రాలను వివిధ ఉపాధ్యాయ సం ఘాల నాయకులతో కలిసి తహసీల్దార్ నరేష్ విడు దల చేశారు. కార్యక్రమంలో శ్రీనివాసులు, రాష్ట్ర సహాధ్యక్షుడు విష్ణు, బుచ్చన్న, లతీఫ్, నరేష్, రాఘవ, పాండునాయక్, జరీనా బేగం, పాండు నాయక్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక..



అయిజ: ఇటిక్యాల మండలం ధర్మారం, తూంకుం ట గ్రామాలకు చెందినచెందిన యువకులు శుక్ర వారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. స్థానిక కాంగ్రెస్ క్యాంప్ కార్యాలయంలో ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ కండువాలు కప్పి వారిని పార్టీలోకి ఆహ్వా నించారు. ఈ సందర్భంగా ఏఐసీసీ కార్యదర్శి సం పత్‌కుమార్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో ఉన్న ప్రతి కార్యకర్తను కడుపులో పెట్టుకుంటానని, ఏ కార్యకర్తకు కష్టం వచ్చినా కన్న కొడుకులా ఆదుకుం టామని అన్నారు. కార్యక్రమంలో పీసీసీ అధికార ప్రతినిధి షేక్షావలి ఆచారి, జిల్లా అధ్యక్షుడు పటేల్ ప్రభాకర్‌రెడ్డి, ఇటిక్యాల మండల అధ్యక్షుడు రుగ్మా నందరెడ్డి, జయన్న, తిమ్మరాజుగౌడ్, ఏసన్న, సవారి, నాగరాజు, భీమన్న, వెంకటేష్, పెద్ద ఆం జనేయులు, పీర్‌సాబ్, రమేష్ పాల్గొన్నారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి



గట్టు : మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను శుక్రవారం ఎంఈఓ కొండారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. విద్యార్థులకు రోజువారీగా మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించే విధంగా హెచ్‌ఎం లు పర్యవేక్షణ చేయాలన్నారు. పాఠశాల పరిస రాలు పరిశుభ్రంగా ఉండే విధంగా చూసుకోవా లన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం నర్సిం హులు, ఉపాధ్యాయులు రవిప్రకాష్, సీఆర్‌పీ రమేష్‌గౌడు పాల్గొన్నారు.

ఇంకుడు గుంతల ఏర్పాటు



అలంపూర్ రూరల్ : మండల పరిధిలోని లింగన్‌వా యిలో శుక్రవారం తొమ్మిది ఇంకుడు గుంతలను స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా నిర్మాణం చేపట్టినట్లు ఎంపీఓ చంద్రకళ తెలిపారు. అలాగే గోబర గ్యాస్ నిర్మాణం, ఎస్ఎస్‌జికి సంబంధించి వాల్ పెయి టింగ్ వేయించినట్లు తెలిపారు. సీగ్రిగేషన్ షెడ్ పనులు, పారిశుధ్య పనులు పరిశీలించి పనులు వేగ వంతం చేయాలని సూచించారు.

కొనసాగుతున్న సమ్మె

గట్టు : పంచాయతీ కార్మికులు పరిపతుమ స్యలు పరిష్కరించాలని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో చేపడుతున్న సమ్మె శుక్రవారంతో తొమ్మిదో రోజుకు చేరింది. సమ్మెకు కాంగ్రెస్ నాయకులు సందర్శించి, సం ఘీబావం తెలిపారు. సమ్మె చేస్తున్న పం చాయతీ కార్మికులకు కాంగ్రెస్ నాయకులు బోజన వసతిని సమకూర్చి అందించారు. ప్రభుత్వం కార్మికుల న్యాయమైన కోర్కెలను తక్షణమే తీర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ నాయకులు బల్గెర నారా యణరెడ్డి, ఆరగిద్ద నర్సింహులు, ఎండీ గౌస్, మహబూబ్‌పాష, కృష్ణ పాల్గొన్నారు.

అలంపూర్ రూరల్: పట్టణంలో ఎంపీడీఓ కార్యాలయం ఎదుట పంచాయతీ కార్మికుల సమ్మె తొమ్మిదోరోజు శుక్రవారం కొనసాగింది. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి నర్సింహ మాట్లాడుతూ 11వ పీఆ ర్‌సీ నిర్ణయించిన ప్రకారం కనీస వేతనం ప్రతి కార్మికుడికి రూ. '19 వేలు అమలు చేయలని డిమాండ్ చేశారు. మహేందర్ లాలన్న, వీరన్న, హుసేన్, నర్సింహులు పాల్గొన్నారు.

ధరూరు : పంచాయతీ కార్మికులను వెంటనే పరి మనెంట్ చేయడంతోపాటు వేతనాలు పెంచాలని కార్మికుల సమ్మె కొనసాగింది. శుక్రవారం మం డల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం గేటు వద్ద సమ్మె చేపట్టారు. న్యాయబద్ధమైన తమ డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని డిమాం డ్ చేశారు. చంద్రాములు, సవా రన్న, దేవసా యం, కాలప్ప, నాగరాజు, హన్మంతు, దేవరాజు, ముంతనాగన్న పాల్గొన్నారు.

మల్దకల్ : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కా ర్యాలయం ఎదుట కార్మికులు సమ్మె నిర్వహిస్తు న్నారు. ఈ సందర్భంగా కార్మికులు రంగన్న, శాంతన్న, కిరణ్‌లు మాట్లాడుతూ కనీస వేతనం , ఉద్యోగ భద్రత, ప్రమాదబీమా కల్పించాలని డిమాండ్‌చేశారు. బుచ్చన్న, తిమ్మన్న, రఫీ, ప్రవీ ణ్, వజ్రమ్మ, భాగ్యమ్మ, జయమ్మ పాల్గొన్నారు.

జాబితాలో పొందుపర్చాలి..



అలంపూర్ రూరల్: చైతన్య యువజన సం ఘం ఆధ్వర్యంలో వరదలో ఇచ్చిన పట్టాలకు సంబంధించిన వారి పేర్ల జాబితాలో లేవని వారి పేర్లను జాబితాలో పొందుపర్చాలని తహసీల్దార్ సుభాస్‌నాయుడుకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. 2009లో వచ్చిన వరదలలో నష్టపోయిన వారికి పట్టాలివ్వడం జరిగిందని, ఇటీవల విచారణకు వచ్చిన అధి కారులు వారి పట్టాలను తీసుకుని తరువాత విడుదల చేసిన తుది జాబితాలో కొందరి పేర్లు మాత్రమే వచ్చాయని, పట్టాలు పంపిణీ చేసిన అర్హులకు ఇళ్లస్థలాలు మంజూరు చేయాలని కోరారు. ఆ సంఘం అధ్యక్షుడు రజినిబాబు, ప్రవీణ్, రాజు, బాలచంద్రుడు, శ్రీరామ్, వీర స్వామి, భరత్, శివ, రాజు పాల్గొన్నారు.

ఇద్దరు అనాథ పిల్లల గుర్తింపు

రాజోళి: ఎస్పీ ఆదేశాల మేరకు శుక్రవారం మండలంలో నిర్వహించిన ఆపరేషన్ ముస్కా న్‌లో ఇద్దరు అనాథ పిల్లలను గుర్తించినట్లు ముస్కాన్ ఆపరేషన్ ఎస్ఐ కేశవరావ్ తెలి పారు. ముస్కాన్‌లో భాగంగా మండలంలోని పచ్చర్లలో వారు ఆపరేషన్ నిర్వహించగా, అన్నా చెల్లెళ్లు ఇద్దరు గొర్రెలను మేపుతున్నారని తెలిసింది. ఈ మేరకు గ్రామంలో తిరిగి వారిని కనుక్కొని బాలల సంరక్షణ సమితి ముందు ప్రవేశపెట్టగా, ఆ పిల్లలకు తల్లిదండ్రులు లేక పోవడంతో వారు బడికి వెళ్లడం మానేసి, పను లకు వెళ్తున్నారని తెలిసిందన్నారు. అందులో బాలికను గద్వాల బాలసదన్‌లో, అబ్బాయిని ఎర్రవల్లిలోని అర్బన్ రెసిడెన్సియల్ స్కూల్‌లో వదిలి, వారికి విద్య, భోజనం అన్ని సదుపా యాలు కల్పించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసీపీఎస్ రవి, ఏఎల్ఓ మెయి నుద్దీన్ పాల్గొన్నారు.

ఏఎస్ఐకి సన్మానం

గట్టు: స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్ఐగా విధు లను నిర్వహిస్తు, ఎస్ఐగా పదోన్నతి పొందిన రాంచందర్‌జీని శుక్రవారం ఆలూరుకు చెందిన యువకులు సన్మానించారు. జెడ్పీ చైర్‌పర్సన్ సరితా తిరుపతయ్య యూత్‌సభ్యులు వీరేష్ నాయుడు, రవి, ఉరుకుందు, ఆంజనేయులు, రామకృష్ణ, దర్మన్న పోలీస్ స్టేషన్‌లో కొత్తగా విధుల్లో చేరిన నందికర్‌తోపాటుగా పదోన్నతి పొందిన రాంచందర్‌జీని శాలువా, పూలమాల లతో సన్మానించి అభినందనలు తెలియజేశారు.

పెంచిన వేతనాలు అమలు చేయాలి

అలంపూర్ రూరల్ : పెంచిన వేతనాలు వెంటనే అమలు చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్య దర్శి నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్ర వారం మండల పరిధిలోని మిడ్డే మిల్స్ కార్మి కులకు పెంచిన వేతనం రూ. 3వేలు వెంటనే అమలు చేయాలని టోకెన్ సమ్మెలో భాగంగా ఎం ఈవో అశోక్‌కుమార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పెరిగిన ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలను పెంచాలని డిమాండ్ చేశారు. కార్మికులు నాగవేణి, మణె మ్మ, మసూం, రాధమ్మ, లక్ష్మీదేవి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

రైతుబీమా చేయించుకోవాలి



అరగిద్దలో రైతుబీమా పత్రాన్ని అందజేస్తున్న ఏఈఓ

గట్టు : రైతులు బీమానమోదు చేయించుకోవాలని వ్యవసాయ అధికారి హన్మంతురెడ్డి రైతులకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం అరగిద్దలో రైతుబీమా నమో దును వ్యవసాయ విస్తర్ణ అధికారి తిరుమలేష్ చేప ట్టారు. కొత్తగా పట్టాదారు పాసుపుస్తకం వచ్చిన రైతుకు బీమానమోదు చేసుకుని, బీమాపత్రాన్ని అందజేశారు. ఈ నెలాఖరు వరకు రైతుబంధు కోసం నమోదు చేసుకొవచ్చునని, వచ్చే నెల 5వరకు రైతు బీమాకు అవకాశం ఉన్నట్లు వ్యవసాయ అధికారి తెలిపారు. రైతులు ఆయా గ్రామాల్లోని రైతు వేదికల్లో అందుబాటులో ఉన్న వ్యవసాయ విస్తర్ణఅధికారులను సంప్రదించాలని కోరారు.

ఐకమత్యంతో ఉండాలి

అలంపూర్ రూరల్ : పద్మశాలీలు ఐక్యమత్యంతో ఎకతాటిపై నిలవాలని జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు పులిపాటి వెంకటేశ్వర్లు అన్నారు. పట్టణం లోని పద్మశాలి కుల బందవుల సభ్యత నమోదు ఆయన ముఖ్యఅతిగా హాజరై సభ్యత్వలను నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పట్టుదలతో ఐక్యమత్యంతో సంఘాన్ని అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. భీమరాయుడు, రఘు, గట్టు శేఖర్, గడ్డం నాగన్న, పల్లె శ్రీనివాసులు, పాల్గొన్నారు.